# సంగ్రహము

మన ప్రయాణానికి ముందుగానే దేవుని స్వభావాన్ని పరీక్షించడం ఎంత సాహస మైనదో మనం మాట్లాడుకున్నది నీకు గుర్తుంటుంది. మార్గ మధ్యమున ఎన్ని దిట్టమైన సవ్వాళ్లు ఎదుర్కొన్నా, మనం కలిసి చేసే దూర ప్రయాణంలో మనం పురోభివృద్ధిని సాధించామని నిరీక్షించాం. తన సృష్టిలోను, తన కుమారునియందును, మరియు లేఖనాల్లోను తన్ను తాను బయలుపరచుకొనక పోయినట్లయితే, దేవుని గూర్చిన మన పరిశోధనలో ఏ విధమైన పురోభివృద్ధిని సాధించగలవారము కాదన్న విషయాన్ని మనం ఒప్పుకుంటాం. దేవుడు తన్ను గూర్చి ఏమి బయలుపరచలేదో దాన్ని మనం తెలిసికోలేం! రెండు వాస్తవాలను గుర్తించేలా యిది మనలను చేస్తుంది. మొదట, ఆయన సహాయ సహకారాలు లేకుండ ఆయనను ఎరగడంలో పూర్తిగా నిస్సహాయులమైయుంటాం. రెండు, సృష్టి ద్వారా దేవుడున్నాడన్న విషయం నిశ్చయంగా ఎరుగగలం. బైబిలునుండి దేవుడు ఎలాటివాడైయున్నది, మనలను ఆయన ఏమి చేయాలని ఎలా ఉండమని కోరుతున్నది నేర్చుకుంటాం. మనం కలిసి చదవడంలో బైబిలును విస్తరించి ఉపయోగించడాన్ని యిది వివరిస్తుంది.

తండ్రిగా దేవుడు బహుముఖ పాత్రను వహించడంలో నాకువలెనే, నీవు కూడా ఆశ్చర్యపడి, భక్తితో భయపడ్డావని నేను నమ్ముతున్నా. మన ప్రయాణంలో కాలముయొక్క మూలలను మనం త్రిప్పుతూ ఉండగా, సుందర దృశ్యాలు – దేవుణ్ణి శాశ్వతుడగు తండ్రిగా, సృజించు తండ్రిగా, సార్వత్రిక తండ్రిగా, ఏర్పరచబడినవారికి తండ్రిగా, మరియు ఆత్మసంబంధమైన తండ్రిగా చూచాం.

ఏదెను తోటలో ప్రాచీన పొగ మంచుల్లో గుండ మనం చూచినప్పుడు వారి ఆరంభ స్థితిలోని స్త్రీ పురుషులు – తమ తండ్రిని పోలిన జీవులుగా – పరిశుద్ధత యొక్క పరిపూర్ణతలో వారున్న దానినిబట్టి మన హృదయాలు ఉల్లసించి గంతులువేశాయి. వారు దేవునికి అవిధేయులై, తన సన్నిధినుండి తోలివేయబడడం, ఆయననుండి ఎడబాటు అయినందున కలిగిన ఫలితాలను అచ్చోటనే తిలకించగా మన హృదయాలు పగిలిపోయినవారమై నిలిచిపోయాం. పడిపోయిన లేక తప్పిపోయిన మానవ జాతిని నెమ్మదిగా తనయొద్దకు చేర్చుకొనడానికి ఆయన చేసిన ఓర్పుతో కూడిన పనిని మనం వెంటాడగా మన ఆత్మలు పునర్జీవం పొందాయి. హద్దులేని చెడుగు జరుగుతున్నప్పటికి, కొందరి నీతిమంతుల ఆత్మలను జలప్రళయమునుండి నోవహు, అతని ఓడ ద్వారా దేవుడు రక్షించాడు. విగ్రహారాధన, విగ్రహ సంబంధమైన మత భక్తి ఉన్నప్పటికి, ఎవని ద్వారా తన జనులైన వారిని నూతన దిశగా నడిపించడానికి, అబ్రాహామును పిలవడంచేత

దేవుడు తన ఘనమైన నమూనాను అమలుపరచడంలో పని కలిగియున్నాడు (గలతీ. 3:6–9). తన ప్రజలను భద్రపరచడానికిని, కడకు వారిని మెస్సీయ, క్రీస్తునొద్దకు నడిపించడానికిని మోషేయనే వ్యక్తిని, అతని ద్వారా ధర్మశాస్త్రాన్ని ఆయన ప్రసాదించాడు (గలతీ. 3:23–25).

అప్పుడు దేవుని అద్వితీయకుమారుడు వినువింతగా లోకంలోనికి అరుదెంచడాన్ని చూచాం. దేవుని "కాలము పరిపూర్ణమైనప్పుడు" మధ్యాహ్నపు సూర్యుని తేజస్సుకంటెను మించిన తేజస్సులో ఆయన కుమారుడు ఈ లోకానికి అరుదెంచడాన్ని మనం చూచాం. వాస్తవానికి ఆయన ఏకైక తత్వము, శోభ, వ్యక్తి, మహిమ అనేవి బలవంతపెట్టునంతగా ఒప్పిస్తాయి, ఎంత అత్యధికమైన భక్తితోనంటే, ఈ పవిత్రమైన నీతిగల మనుష్యుడు లోక పాపమంతటికొరకు తన్ను తాను బలిగా అర్పించుకున్నప్పుడు, సూర్యునియొక్క తేజో ప్రకాశముకూడా చీకటిలో జోగిపోయింది (మార్కు 15:33). ఆ దృశ్యం ఎంత స్పష్టమైనది గాను, ఎంత చొచ్చుకొనిపోయేదిగాను, ఎంత "మరో లోకానికి" చెందిన ఎలిమెంట్స్ గాను ఉన్నాయంటే, యేసు మరణిస్తుండగా ఎదుట నిలిచి తిలకించుతున్న శతాధిపతి, " –నిజముగా ఈ మనుష్యుడు దేవుని కుమారుడే" అని చెప్పేలా చేశాయి (మార్కు 15:39).

మనం నమ్మశక్యముకాని ప్రయాణంలో ఉన్నాం. ఎట్టకేలకు, నజరేయుడగు యేసునకు – దేవుడు తానే ఆత్మసంబంధమైన తండ్రిగా చిత్రించుకున్నాడు – అయితే అదియే కథ యొక్క అంతమా? దేవుడు తనకు ఆత్మసంబంధమైన తండ్రియని చూపుటకు మాత్రమే ప్రభువైన యేసు ఈ లోకమునకరుదెంచెనా? మన అత్యధికమైన స్తుతికిని అచ్చరువునకును యోగ్యమైన లేక పాత్రమైన మనస్సును కలతపరచే ప్రత్యక్షతయే. అయినా, మన ఆత్మలను వేదనపరచి, కృతజ్ఞతతో స్తుతులు చెల్లించేలా చేసేలా మన మనస్సులను బాగా వికసింప జేసేది యింకా ఉంది. ప్రభువైన యేసునకు ఆత్మసంబంధమైన తండ్రిగా దేవుడు, మనకు కూడా ఆయన ఆత్మసంబంధమైన తండ్రియగునట్లు, తన కుమారుని మన పాపములకొరకు బలిగా సమర్పించాడు. మనమధ్య దేవుని పనికి శిఖరాగ్రమిది. కాలం ఎంతవరకు కొనసాగుతుందో, యింతకంటే రానున్న గొప్ప కార్యమేమీ లేదు. రానున్న శతాబ్దాలలో, బైబిలువంటి మరొక పాత్రగాని (భూమిమీద) ఉండదు. క్రైస్తవ యుగంలో, ఆయన గొప్ప విమోచనా సంకల్పము యొక్క ఉచ్ఛ స్థితిని మనం అనుభవిస్తున్నాం. అది బహు ఆశ్చర్యకరమైన ఏర్పాటు. సమాధానపరచుకొనే దేవుని పనికి యిది చిట్ట చివరిది. ఇది క్రీస్తునందు ఏకంగా సమకూర్చాలని దేవుడు లోకారంభానికి ముందే చూచింది:

> ఎట్లనగా తన ప్రియునియందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపా మహిమకు కీర్తి కలుగునట్లు, తన చిత్త ప్రకారమైన దయాసంకల్పముచొప్పున, యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తనకోసము నిర్ణయించుకొని, మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడకమునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను (ఎఫెసీ. 1:4–6).

కృపగల, ప్రేమ స్వరూపియగు తండ్రిచే ఎంతటి ఘనమైన మహిమగల పని జరిగింది! మనము ఆయన కుమారులమయ్యే మార్గమొక దానిని ప్రసాదించాడు. ఆయన మనకు ఆత్మ సంబంధమైన తండ్రిగా ఉండగోరాడు. ఆ జాతి ఆరంభంలో మానవుని ఎంత పవిత్రంగా నిర్మించాడో, అంతగా ఆయన తిరిగి మనలను సృజింపగోరుతున్నాడు. మనం ఆయన కుటుంబంలోనుండ వాంఛిస్తున్నాడు. "ఇంటికి రమ్మని" ఆయన మనలను కోరుతున్నాడు.

కృపగల ఆయన పిలుపునకు మనం ఎలా జవాబు యివ్వాలి? నమ్మనశక్యమైన ఆయన ప్రేమా బలిదానమైన – యేసు క్రీస్తును మనం అంగీకరిద్దాం (యోహాను 8:24). ఆయనను దేవుని కుమారుడని విశ్వసించి, మారుమనస్సుతో ఆయన యొద్దకు మరలి (లూకా 13:1–5), ఆయనలోనికి పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మం పొందుదాం (మత్తయి 28:18–20; అపొ. 2:38, 39). ఇలా సమాధి చేయబడడంలో, మనం పాపం విషయమై చనిపోయి, క్రొత్త జన్మయందు నూతన జీవం పొంది నడుచుకొనడానికి లేపబడతాం (యోహాను 3:3–5; గలతీ. 3:26–29; రోమా 6:1–12). ఈ విధంగా క్రీస్తునందు మన విశ్వాసాన్ని ఒప్పుకొంటాడని ఎరుగుతాం (మత్తయి 10:32, 33). క్రీస్తునందు మనము దేవుని "నూతన సృష్టి"యై ఉన్నాం.

> కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను; ఇదిగో క్రొత్తవాయెను; సమస్తమును దేవునివలననైనవి; ఆయన మనలను క్రీస్తు ద్వారా తనతో సమాధానపరచుకొని, ఆ సమాధానపరచు పరిచర్యను మాకు అనుగ్రహించెను. అదేమనగా, దేవుడు వారి అపరాధములను వారిమీద మోపక, క్రీస్తునందు లోకమును తనతో సమాధానపరచుకొనుచు … (2 కొరింథీ. 5:17–19ఎ).

వ్యవహారము జరిగిపోయింది. మన పాపములకొరకు దేవుడు తన కుమారుని బలిగా సమర్పించాలనే ఆయన సంకల్పం మహిమాయుక్తంగా నెరవేర్చబడింది. "క్రీస్తునందు లోకాన్ని తనతో సమాధానపరచుకోవాలన్న" ఆయన ప్రసాదాన్ని మనం స్వీకరించినప్పుడు, తన కుమారుడైన యేసుద్వారా దేవుడు మనకు ఆత్మసంబంధమైన తండ్రియైయుంటాడు. మన నిత్య గమ్యం కొరకు ఎంత ఘనమైన సంరక్షణ! మన ఆత్మసంబంధమైన తండ్రి సమస్తాన్ని ఏలువాడుగాను, ప్రభువైన యేసు మన రక్షకుడు, సహోదరుడు, మరియు స్నేహితుడుగాను, మనం దేవుని పనిలోని భాగంగాను రూపొందినప్పుడు, అది ఎంతటి భక్తి భావనతో వివేకముగల జీవులను ప్రేరేపిస్తుందంటే, దేవుని అనంత జ్ఞానంచేత మహా విశ్వమంతా ఆశ్చర్యపడిపోతుంది. ఎఫెసీ. 3:10–12 యిలా అంటుంది,

> దేవుడు మన ప్రభువైన క్రీస్తుయేసునందు చేసిన నిత్యసంకల్పము చొప్పున, పరలోకములో ప్రధానులకును అధికారులకును, సంఘము ద్వారా తన యొక్క నానావిధమైన జ్ఞానము ఇప్పుడు తెలియబడవలెనని ఉద్దేశిం(చాడు) …. ఆయనయందలి విశ్వాసముచేత ధైర్యమును నిర్భయమైన ప్రవేశమును ఆయననుబట్టి మనకు కలిగియున్నవి.